# విజయరహస్యం

- ఎం.నాగలక్ష్మి

గుట్టలనీ, పుట్టలనీ, వాగులనీ, వంకలనీ దాటుకుంటూ దడదడ లాడిపోతూ పరిగెడుతోంది సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్.

స్తంభాలు వెనక్కు వెళ్తోంటే గమ్యం దగ్గరపడుతోందని రిలీఫ్‌గా ఉంది రేవతికి. అబ్బ రైలెక్కి ఇరవై నాలుగు గంటలు దాటిపోయింది. ఎక్కడ జామ్‌నగర్? ఎక్కడ ఆంధ్రా.. రైలెక్కినప్పుడల్లా ''నీ తప్పులకి, అపరాధాలకి ఒకరోజు జై(రై)లు శిక్ష విధించడమైనది'' అని దేవుడు ఇచ్చిన జడ్జిమెంట్ అమలులోకి వచ్చింది అనుకుంటుంది రేవతి.

పిల్లలతో మూడు పూటలు రైల్లో కూర్చోవడం శిక్ష కాక మరేమిటి? అయినా ప్రయాణం అష్టకష్టాలలో ఓ కష్టం అని ఊరికే అన్నారా? రాజమండ్రి రావడానికి ఇంకెంతోసేపులేదు.. ఓ గంట అలా.. అలా కాలక్షేపం చేస్తే.. రేవతి కిటికీలోంచి బైటికి చూస్తూ కుదురుగా కూర్చున్న పిల్లలవైపోసారి చూసి కళ్ళు మూసుకుంది.

అమ్మ ఏం చేస్తూ ఉండి ఉంటుంది. తనకిష్టం అని గుమ్మడిబద్దా, ఆనపకాయ ముక్కా, బూడిదగుమ్మడి చెక్కా వేసి దప్పళం పెట్టి ఉంటుంది. కమ్మగా వేయించిన కందిపప్పుతో ముద్దపప్పూ ఆవపెట్టిన పనసపొట్టు కూరా, గుమ్మడి వడియాలూ, ఎర్ర అప్పడాలూ.. తల్చుకుంటున్న వంట ఘుమఘుమలు ముక్కుపుటాల్ని తాకినట్టు రేవతి పెదవులు చిరునవ్వుతో విచ్చుకున్నాయి. నోట్లో లాలాజలం ఊరుతోంది ఊహించిన కొద్దీ..

అబ్బ ఎన్నాళ్ళైంది అవన్నీతిని... తన ఫ్రెండ్స్ ఎలా ఉన్నారో.. రాధ, సుగుణ, అర్చన, లలిత..

మూడేళ్ళయింది తను వెళ్ళి.. ఏడాది క్రితం ఆడపడుచు పెళ్ళికి అమ్మానాన్నా వచ్చారు హైదరాబాదుకి. అప్పుడు రాజమండ్రి వెళ్ళడం తనకి అవలేదు.. అత్తారింటి నుంచే వెనక్కి జామ్‌నగర్ వెళ్ళిపోయింది.

''అమ్మా ఇంకెప్పుడు వస్తుంది మన ఊరు?'' తుషార్ బుంగమూతిపెట్టి అడుగుతోంటే నవ్వు వచ్చింది రేవతికి.

''ఇదిగో.. వచ్చేస్తోంది.. నువ్వూ.. అక్కా షూస్ వేసుకుని రెడీ అయిపోండి. నేను కూడా సామాను సర్దేస్తాను..''

స్వాతి, తుషార్‌లు హుషారుగా సాక్స్‌లు వేసుకుని జోళ్ళు వేసుకోవడంలో మునిగిపోయారు. రేవతి బెర్త్ మీద సామాన్లు అన్నీ దింపి సీటుమీద ఓ వారగా పేరుస్తోంది.

''ఎక్కడికి వెళ్ళాలమ్మా..'' ఎదురుసీట్లో ఉన్న ముసలాయన రేవతిని అడిగాడు.

''రాజమండ్రి అండీ.''

ముసలాయన చిన్నగా నవ్వాడు ''ఇంకా అరగంట పడ్తుంది.. అప్పుడే కంగారు దేనికమ్మా..''

ఇరవై నాలుగ్గంటలపైన రైల్లో కూర్చునేవాళ్ళకి అప్పుడప్పుడు ఇలా సామాన్లు పైకి ఎక్కిస్తూ ఉండడం, దింపుతూ ఉండడం వాటిల్ని సర్దుతూ ఉండడం ఇదే ఎక్సర్‌సైజు అయినా, కాలక్షేపం అయినా రేవతి మనసులోనే నవ్వుకుంది.

''అమ్మా తాతయ్య కారు తెస్తారా? మనం రిక్షాలో వెళ్ళాలా?'' స్వాతి, తుషార్ రేవతికి చెరోవైపు కూర్చుని ప్రశ్నలడగడం మొదలుపెట్టారు.

''నువ్వు గోల్ గోల్ స్వీటు కొనిపెట్టకపోతే నేను మళ్ళీ రైలెక్కి నాన్న దగ్గరికి వెళ్ళిపోతా..'' తుషార్ రేవతికి తనిచ్చిన వాగ్దానం గుర్తు చేశాడు.

గోల్ గోల్ స్వీట్ అంటే లడ్డూ.. తుషార్ తండ్రిని వదిలి రైలెక్కనంటే రేవతి ఎన్నో మాయమాటలు చెప్పో, వాగ్దానాలు చేసో వారిని సమాధానపరచాల్సి వచ్చింది.

'బాగానే గుర్తుపెట్టుకున్నాడు వెధవాయ్..' నవ్వుకుంటూ ముద్దుగా అనుకుంది లోలోపల.

తుషార్ అలా డిమాండ్ చేసి కొనిపించుకో... స్వాతికి నచ్చలేదు.

తనూ అడగాలి ఏదైనా.. ఆ .. ''అమ్మా.. నాకు పట్టులంగా ఎర్రది కొంటానన్నావు..''

''ఒకే కొంటాగా.. అదుగో మన స్టేషన్ వచ్చేసింది.. తాతగారు ఎక్కడ ఉన్నారో చూడండి..'' రేవతి బయటికి చూస్తూ తండ్రి కనపడగానే చెయ్యి ఊపింది.

• • •

రెండ్రోజులు రెండు క్షణాల్లా గడిచిపోయాయి రేవతికి. చెల్లెలు పిల్లలూ, చెల్లెలు సునందా అప్పటికే వచ్చి ఉండడంతో పిల్లలకీ కంపెనీ దొరికిపోయింది. అక్కా చెల్లెళ్ళు కబుర్లు చెప్పుకుంటూ తమకిష్టమైనవి అమ్మనడిగి చేయించుకుంటూ పిల్లల్ని కూడా అమ్మానాన్నలకే వదిలేశారు.

ఇంట్లో కబుర్లు కాస్త తగ్గగానే రేవతికి ఫ్రెండ్స్ గుర్తు వచ్చారు. ''అమ్మా అర్చన కనిపించిందా ఎప్పుడైనా.. ఊళ్ళో నా ఫ్రెండ్స్ ఎవరెవరు ఉన్నారు? ఏమైనా తెలుసా?''

''ఏకాదశినాడు గుళ్ళో.. నీ ఫ్రెండ్ సత్యవాణి కన్పించింది. 'ఎలా ఉంది రేవతి? ఎప్పుడు వస్తుంది' అని అడిగింది.. ఇంకెవరూ ఈమధ్య కన్పించలేదు. ఆ అన్నట్టు కోమలి నీ బెస్ట్ ఫ్రెండ్.. ఏం చేసిందో తెలుసా..''

'కోమలి నా బెస్ట్‌ఫ్రెండేం కాదు, అసలు అది నా ఫ్రెండే కాదు' రేవతి లోపలే చిరాగ్గా అనుకుంది.

''ఆ మధ్య సూసైడ్ చేసుకోబోయింది అని విన్నాం. ఇప్పుడు బాగానే ఉందిలే. మొన్న వాళ్ళమ్మ వాళ్ళింటి దగ్గర కన్పించింది.. కాస్సేపు మాట్లాడింది''. రేవతి కళ్ళు ఆశ్చర్యంతో పెద్దవయ్యాయి.


'కోమలి– సూసైడ్.. ఇంపాజిబుల్.. ఐకాంట్ బిలీవ్ దిస్' లోపలే అనుకుంది.

''ఎందుకలా చేసింది?'' అప్రయత్నంగానే రేవతి నోట్లోంచి బయటికి వచ్చిందీప్రశ్న.

''దుర్గమ్మ తల్లి.. అదే కోమలి అత్తగారి సంగతి ఊరంతా తెల్సిందేగా. గయ్యాళి గంప.. మనుష్యులని ప్రాణంతోటే వేయించుకు తినేసేరకం. ఆవిడ ధాటికి తట్టుకోలేక ఇద్దరు కొడుకులు, కోడళ్ళు ఇల్లు వదిలి వెళ్ళిపోయారు. పాపం కోమలి ఆవిడతో పడలేక అంతటి అఘాయిత్యానికి ఒడికట్టి ఉంటుంది.'' సుభద్రమ్మ మాటలు వింటూ ఆలోచనలో పడింది.

కోమలి వాళ్ళ ఇల్లు అదేవీధిలో నాలుగిళ్ళ అవతల ఉంది. దాదాపు ఇరవైఏళ్ళు ఒకేవీధిలో ఉండడం.. ఒకే క్లాసు చదవడంవల్ల కోమలి రేవతి ఫ్రెండ్ అనుకుంటారు అందరూ.

నిజానికి రేవతికి కోమలిని చూస్తే చిరాకు. ఎంత దూరంగా ఉందామనుకున్నా.. కోమలి వదిలేరకం



## తెలివైన చెట్లు

చెట్లలో కూడా తెలివైనవి, తెలివి తక్కువవి ఉంటాయా అన్న అనుమానం మీకొస్తే ఇదిగో మీ సందేహానికి సమాధానం. తమ ఉనికిని తాము రక్షించుకునేందుకు కొన్ని చెట్లు ఒకరకమైన రసాయనాలను విడుదలచేసి క్రిమికీటకాలను దూరంగా ఉంచుతాయి. ఆస్ట్రేలియా తీర ప్రాంతాలలో పెరిగే తాటిచెట్లను పోలిన కొన్ని చెట్లు తమను తాము రక్షించుకునేందుకు ఓ తెలివైన పద్ధతిని అవలంభిస్తాయి. వీటి ఆకుల్ని ఏ జంతువులూ తినకుండా ఉండేందుకుగాను ఇవి చీమల్ని ఆకర్షించి తమ కాండాలమీద, ఆకుల మధ్యలో గూళ్ళు కట్టుకుని ఉండేందుకు సహకరిస్తాయి. ఈ చీమలు తమపై దాడి చేస్తాయేమోనన్న భయంతో ఏ జంతువూ ఈ చెట్ల జోలికి పోవు. ఇంతా చదివి ఈ చెట్లకు తెలివిలేదు అనగలమా?


## అపురూపమైన తాళ్ళ వంతెన

స్పెయిన్‌ను పాలించిన పెరూ వంశపు రాజులను 'ఇంకాలు' అని వ్యవహరిస్తారు. అయితే వారికి వంతెనల నిర్మాణంలో మంచి పేరుంది. 'ఇంకాల' నైపుణ్యానికి మచ్చుతునకగా అపూరిమాక్ ఛాకా బ్రిడ్జిని చెప్పుకోవచ్చు. అపూరిమాక్ నది మీద నలభై మీటర్ల పొడవున నిర్మించిన ఈ బ్రిడ్జి పూర్తిగా తాళ్ళతోనే రూపొందించబడింది. అనేక సార్లు పేనిన ఈ తాళ్ళు ఎంతో ధృడంగా ఉన్నాయి. తాళ్ళతో తయారైన ఈ అపురూపమైన వంతెన ఆరువందల సంవత్సరాలకు పైగా ఉపయోగించబడటమే ఓ గొప్ప విశేషం.

## హలో-హలో

ఐర్లండ్‌లోని కిలార్నెలోగల 'ఈగిల్స్ నెస్ట్‌కేవ్'కు ఓ ప్రత్యేకత వుంది. ఈ గుహలో మనం ఒకసారి 'హలో' అంటే చాలు ఆ శబ్దం వందసార్లు ప్రతిధ్వనిస్తుంది.

- భూక్యా గోపీనాయక్




కోమలి తెలివితేటలముందు అవి సాగేవికాదు.

రేవతి ఇవ్వదేమో అన్న అనుమానం వచ్చినప్పుడు రేవతి ఇంట్లో లేని టైములో వచ్చి సుభద్రమ్మ 'ఆ పుస్తకాల సంగతి నాకు తెలియదమ్మా' అన్నాసరే తనే వెతుక్కుని పట్టుకుపోయేది.

కోమలి మరీ తెలివైనదేంకాదు.. కానీ ఇతరుల తెలివితేటల్ని ఉపయోగించుకుని తనో వెలుగు వెలిగిపోయేరకం.

'ఇంటిలిజెంట్.. గుడ్ స్టూడెంట్.. వెరీ యాక్టివ్' అన్న బిరుదులుండేవి కోమలికి కాలేజీలో.

తెలివి అన్నది ఒక్కటే రకంకాదు... తెలివితేటలు రకరకాలుగా ఉంటాయి అనేవాడు రేవతి మామయ్య. కోమలిని చూశాక మామయ్య మాటలు నిజమే అని తెల్సింది రేవతికి. కొందరిది ఒట్టి చదువు తెలివి... కొందరిది బతకనేర్చిన తెలివి.. పబ్బం గడుపుకునే తెలివి. పక్కవాళ్ళ తెలివితేటల్ని తమ తెలివిగా మార్చుకునే తెలివి కొందరిది... ఎదుటివాళ్ళని తక్కువచేసి తమ గొప్పతనం దివిటీలా వెలిగిపోయేటట్టు చేసుకునే తెలివి కొందరిది. కోమలి గెలుపు గుర్రాల్ని కనిపెట్టడంలో దిట్ట. దాన్ని మచ్చిక చేయడంలో మరీ దిట్ట. మగవాళ్ళ కంఠానికి ఓస్థాయి తక్కువగా గరగరలాడే కంఠస్వరం ఉన్న కోమలి రమణి పుణ్యమా అని ఎన్నో గ్రూప్‌సాంగ్ ప్రైజులు తెచ్చుకుంది.

డిబేట్ కాంపిటేషన్స్‌కి 'దీప్తి' కోమలి ఫ్రెండ్.. ఎస్సేలు రాసేటప్పుడు ఇందిర.. ఇంక ఆటల్లో కోమలికి తన జయింట్ పర్సనాలిటీలే చాలు ఎలాంటి పరిస్థితులనైనా తన కనుకూలంగా మార్చుకోగలిగే నేర్పు ఉన్న కోమలి.. సూసైడ్.. అదే అత్తగారి అత్తరికం భరించలేక. కోమలికి అంత అధైర్యం లేదు. ''ఛీ.. ఛా. అన్నా చూరు పట్టుకుని వేళ్ళాడేరకం.. అత్తగారెంత తెలివైంది అయినా, గయ్యాళిగంప అయినా ఇట్టే బుట్టలో పెట్టెయ్యగల తెలివి ఉంది కోమలిలో.

ఎక్కడో ఏదో తిరకాసు ఉంది. ఏదో మెలిక ఉంది. అదేమిటో? రేవతి ఆలోచిస్తూండిపోయింది.

బి.ఏ. చదువు పూర్తవుతూనే రేవతికి పెళ్ళయిపోయింది. కోమలికి కూడా సంబంధాలు చూడడం మొదలుపెట్టారు. కోమలి తల్లిదండ్రులకి ఏకైక సంతానం. సగటు ఆడవాళ్ళకంటే నాలుగంగుళాలు పొడుగ్గా దానికి తగ్గట్టు భారీగా ఉండేది. చాలామంది పెళ్ళి కొడుకులు కోమలి పర్సనాలిటీ చూస్తూనే పారిపోయేవాళ్ళు. అదీగాక కోమలి వాళ్ళ నాన్న రంగూ, వాళ్ళ నాన్న చేసే చింతపండు వ్యాపారం రంగూ పుణికి పుచ్చుకుంది.

ఈ కారణాలవల్లా ఒక్కగానొక్క కూ... ఊళ్ళో ఇచ్చుకోవాలన్న కోమలి తల్లిదం... వల్లా ఎన్ని సంబంధాలు చూసినా ఒక్కటీ ...

అటు దుర్గమ్మ ధాటి గురించి కథలు ... ప్రచారం అవుతూండడంతో ఆవిడ మూ... నరహరికీ పెళ్ళియోగం ప్రాప్తించలేదు. ... ఏడాదిన్నర క్రితం కోమలికీ, నరహరికీ పెళ్ళ...యింది.

రేవతి తన ఫ్రెండ్స్ ఫోన్ నెంబర్లు పట్టుకుని ... రికీ ఫోన్ చెయ్యడం మొదలుపెట్టింది. ... సుగుణ ఊళ్ళోనే ఉన్నారు. వాళ్ళతో చాలాసేపు మా...డింది. మాటల మధ్యలో కోమలి విషయం వచ్చింది. వాళ్ళ అభిప్రాయం కూడా తెల్సుకున్నాక రేవతికి అ...మైపోయింది సూసైడ్ అత్తగారిని దారిలో పెట్టడానికి కోమలి ఎన్నుకున్న ఆయుధం అని.

''సూసైడ్ అయితే పేపర్లో వస్తుంది. పోలీసుకేస్ అవుతుంది. మరి అలా అయిందా అమ్మా.''

''అలాంటిదేం లేదు. అసలు ఈ విషయమే చాలా తక్కువమందికి తెలుసు. కోమలి బాబాయ్ కొడుకు ఇక్కడే సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా పని చేస్తున్నాడు. కేసు అదీ ఏం లేదు'' సుభద్రమ్మ అంది.

''దుర్గమ్మ మారిపోయిందిట.. కోమలిని ఇప్పుడెంతో బాగా చూసుకుంటోందిట. పెద్దకొడుకులిద్దరూ కూడా ఇప్పుడు అమ్మతోనే ఉంటూ అందరూ కల్సి వ్యాపారం చూసుకుంటున్నారు.''

రెండ్రోజుల తర్వాత సునందతో సినిమాకి వెళ్ళిన రేవతికి నలుగురు ఆడవాళ్ళు నవ్వుతూ సరదాగా కబుర్లు చెప్పుకోవడం కన్పించింది. అందరికంటే ఎత్తుగా, భారీకాయంతో ఉన్న కోమలిని ఇట్టే పోల్చుకుంది రేవతి వెనకనుంచి చూసినా. పలకరిద్దామా వద్దా అన్న సందిగ్ధంలో ఉండగానే కోమలి వెనక్కి తిరిగి రేవతిని చూసి సంతోషంగా వాళ్ళ దగ్గరికి వచ్చింది.

రేవతిని వాళ్ళత్తగారికి పరిచయం చేసింది కోమలి. రేవతి 'దుర్గమ్మ' అనబడే ఆ గయ్యాళి గంపని చూడడం అదే మొదటిసారి. ఆవిడకా పేరు ఎందుకు వచ్చిందోకానీ దుర్గమ్మ ఎంతో మర్యాదగా నవ్వుతూ చాలా ఆప్యాయంగా మాట్లాడింది రేవతితో, సునందతో. ''కోమలి మాయింటి లక్ష్మి. కోమలి వచ్చాకే వ్యాపారం బాగా సాగుతోంది. అన్నదమ్ములంతా కలిసి వ్యాపారం చూసుకుంటున్నారు.'' మాట్లాడిన పావుగంటలో కోమలిని ఆకాశానికెత్తేసింది.

ఇంటికి రమ్మంటూ పదిసార్లు చెప్పింది. కొంతమంది అనుకున్నది ఏడ్చో, మొత్తుకునో, బెదిరించో, చెల్లించో సాధిస్తారు. అలాంటివాళ్ళల్లో కోమలి ఒకర్తి.. దుర్గమ్మ ముందు ఎటువంటి మనిషో కానీ కోమలి ఆవిడని పూర్తిగా మార్చేసి కొత్తమనిషిని చేసింది.

అనుకున్నది సాధించే నేర్పు కోమలి ప్రత్యేకత. 'సాధించలేనిది ఏమీలేదు' అన్న నినాదానికి ప్రతీకగా కన్పించింది కోమలి రేవతి కళ్ళకి.

★